**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ**
**తేదీ : డిసెంబరు 27, 2016**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
విజయవాడ.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం: రైతుల భూములు పరిశ్రమాధిపతులకు పెట్టుబడిగా మార్చవద్దని కోరుతూ...**

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి పేరుతో అదనంగా 7 జిల్లాల్లో సుమారు లక్ష ఎకరాలు భూమిని సేకరించడానికి ఎపిఐఐసి 5వేల కోట్లు అప్పు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. గత ప్రభుత్వం సెజ్‌లకు అనుమతిస్తే అందులో కాకినాడ సెజ్‌వంటి సెజ్‌లలో సేకరించిన 37వేల ఎకరాలలో 30వేల ఎకరాలు నిరుపయోగంగా ఉన్నాయి.

ఇప్పుడు కొత్తగా వెంటనే మరో లక్ష ఎకరాలు పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టడానికే ఈ భూసేకరణకు శ్రీకారం చుదుతున్నారు. ఎటువంటి సొంత పెట్టుబడులు లేకుండా కేవలం ప్రభుత్వం నుండి వందల, వేల ఎకరాలు అవసరాలకు మించి పరిశ్రమల పేరుతో తీసుకుని ఆ భూములనే బ్యాంకుల్లో తనఖాలు పెట్టి కోట్ల రూపాయలు లోన్లు తీసుకుని వాటినే పెట్టుబడిగా మారుస్తున్నారు. 85%గా ఉన్న సన్న, చిన్నకారు రైతులను నిర్వాసితులను చేసి పారిశ్రామిక వేత్తలకు పెట్టుబడిగా మార్చడం సహించరానిది.

పారిశ్రామిక అవసరాల కోసం ఏ పరిశ్రమలకు ఎంత భూమి అవసరమో నిర్దిష్టంగా ప్రకటించాలి. అప్పుడు మాత్రమే 2013 చట్ట ప్రకారం అవసరానికి అనుగుణంగా భూములను సేకరించాలి. అప్పటి వరకు ఈ భూసేకరణ నిలిపివేయాలని కోరుతున్నాను.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి